క్లుప్తంగా

ఆరుట్లలో మాజీ మంత్రి జయంతి



ఇంద్రారెడ్డి విగ్రహానికి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

మంచాల: మాజీ మంత్రి ఇంద్రారెడ్డి జయంతి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా మండల పరిధి ఆరుట్ల పాత బ్యాంక్ కాలనీలో ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పలువురు నాయకులు.. ఇంద్రారెడ్డి సేవలను కొనియాడారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు విష్ణు వర్ధన్‌రెడ్డి, వెంకటేశ్ యాదవ్, ఎల్లేష్, బుగ్గరాములు, శ్రీనివాస్, కరుణాకర్‌రెడ్డి, చంద్రయ్య, రణారెడ్డి, జంగయ్య గౌడ్, కృష్ణ, సురేష్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గ్యార్మీ పండుగ



దర్గా వద్ద ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు

ఆమనగల్లు: తలకొండపల్లి మండల కేంద్రంలోని మహబూబ్ దర్గా వద్ద గ్యార్మీ పండుగ ఘనంగా జరిగింది. జామై మసీదు అధ్యక్షుడు మహ్మద్ ఖాజాపాష, మహ్మద్ గౌస్‌పాషల ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా దర్గ వద్ద చాదర్ కప్పి ఫాతేహాలు ఇచ్చి, ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అన్నదానం చేశారు. కార్యక్రమంలో నాయకులు సయ్యద్ ఉస్మాన్, సయ్యద్ షమి, సయ్యద్‌రఫీ, సయ్యద్ ఖాజామైనొద్దీన్, ఖాదర్, మహబూబ్‌అలీ తదితరులు పాల్గొన్నారు.

డీజీపీకి శుభాకాంక్షలు



డీజీపీ శివధర్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న పారిజాత, నర్సింహారెడ్డి దంపతులు

బడంగ్‌పేట్: రాష్ట్ర డీజీపీగా బాధ్యతలు చేపట్టిన బత్తుల శివధర్‌రెడ్డిని శనివారం లక్డికపూల్‌లోని డీజీపీ కార్యాలయంలో బడంగ్‌పేట్ మాజీ మేయర్ చిగురింత పారిజాత, నర్సింహారెడ్డి దంపతులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

స్థానిక ఎన్నికల్లో సత్తాచాటాలి



మాట్లాడుతున్న నాయకులు

కందుకూరు: స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులు పోటీ చేసి సత్తా చాటాలని సీపీఎం మండల కార్యదర్శి బుట్టి బాల్‌రాజ్ పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలో కామ్రేడ్ నోముల నర్సింహ అధ్యక్షతన మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలకు ఈ నెల 9న నామినేషన్లు ప్రారంభం కానున్నాయని, పార్టీ తరఫున పోటీ చేసేలా శ్రేణులను సమాయత్తం చేయాలన్నారు. వార్డు సభ్యుడి మొదలు సర్పంచ్ స్థానాల్లో పోటీ చేయాలన్నారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు కృష్ణ పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ నిరుపేదలకు వరం

ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

షాద్‌నగర్: ప్రభుత్వం అందిస్తున్న ముఖ్యమంత్రి సహాయ నిధి(సీఎంఆర్‌ఎఫ్) నిరుపేదలకు వరం లాంటిదని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని 13వ వార్డుకు చెందిన కృష్ణకు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద రూ.56వేల చెక్కు మంజూరు కాగా.. శనివారం పట్టణంలోని ప్రభుత్వ క్యాంపు కార్యాలయంలో ఆయన చెక్కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిరుపేదల అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలను అందించేందుకు సీఎం రేవంత్‌రెడ్డి చర్యలు తీసుకుంటున్నారన్నారు. పేద ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని అందించేందుకు ప్రభుత్వం సీఎంఆర్‌ఎఫ్ నిధులను అందిస్తోందన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహ్మద్ అలీఖాన్‌బాబర్, నాయకులు బస్వం పాల్గొన్నారు.

స్థానిక పోరు.. అభ్యర్థుల జోరు

- ఆశావహుల పోటాపోటీ
- జెడ్పీటీసీ, ఎంపీటీసీ టికెట్ల కోసం పరుగు
- పార్టీ పెద్దల చుట్టూ ప్రదక్షిణలు
- అధికార, ప్రతిపక్ష పార్టీ అభ్యర్థుల హడావుడి
- పల్లెల్లో ఓట్ల పండుగ షురూ



ఆమనగల్లు: దసరా పండుగ ముగిసింది. ఓట్ల పండుగ వచ్చింది. స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ ప్రకటించడంతో పల్లెల్లో రాజకీయాలు వేడెక్కాయి. ఎంపీటీసీలు, జెడ్పీటీసీలుగా పోటీ చేసేందుకు ఆశావహులు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు. అధికార కాంగ్రెస్ నుంచి అత్యధికులు పోటీపడుతున్నారు. బీఆర్‌ఎస్, బీజేపీ నుంచి ఉత్సాహం చూపుతున్నారు. పార్టీ పెద్దలను, ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు పరుగు తీస్తున్నారు.

మొదటి విడతలో..

స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్‌ను అధికారులు ప్రకటించారు. ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు రెండు దశలలో, సర్పంచ్ ఎన్నికలు మూడు దశల్లో అక్టోబర్ 9 నుంచి నవంబర్ 11 వరకు నిర్వహించనున్నారు. ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు మొదటి విడతగా ఈ నెల 23న, సర్పంచ్ ఎన్నికలు మొదటి విడతలో 31న నిర్వహించనున్నారు. ఈ మేరకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇదిలా ఉండగా.. ఈ నెల 8న హైకోర్టు వెల్లడించే తీర్పు ఎలా ఉండనుందో, ఎన్నికలు జరుగుతాయో లేవోనన్న ఆందోళన అందరినీ వెంటాడుతోంది.

రిజర్వేషన్ల వివరాలు

ఆమనగల్లు, మాడ్గుల, తలకొండపల్లి, కడ్తాల్ మండలాల ఎంపీటీసీ, జెడ్పీటీసీ, ఎంపీపీ, సర్పంచ్‌ల రిజర్వేషన్లు ఇలా ఉన్నాయి. కల్వకుర్తి నియోజకవర్గంలోని మూడు మండలాలు నాగర్‌కర్నూల్ జిల్లాలో, నాలుగు మండలాలు రంగారెడ్డి జిల్లాలో ఉన్నాయి. రంగారెడ్డి జిల్లాలో ఉన్న ఆమనగల్లు జెడ్పీటీసీ, రెండు ఎంపీపీలు జనరల్‌కు కేటాయించారు. తలకొండపల్లి జెడ్పీటీసీ బీసీలకు, ఎంపీపీ ఎస్టీలకు కేటాయించగా.. మాడ్గుల జెడ్పీటీసీ బీసీ, ఎంపీపీ జనరల్, కడ్తాల్ జెడ్పీటీసీ బీసీ మహిళ, ఎంపీపీ జనరల్ మహిళకు రిజర్వ్ చేశారు.

జెడ్పీటీసీ ఆశావహులు వీరే..

ఆమనగల్లు జెడ్పీటీసీగా కాంగ్రెస్ నుంచి బరిలో దిగేందుకు జెడ్పీటీసీ మాజీ సభ్యుడు శ్రీనివాస్‌రెడ్డి, పార్టీ మండల మాజీ అధ్యక్షుడు రాములు, మాజీ వైస్ ఎంపీపీ అనంతరెడ్డి, సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు ఎగిరిశెట్టి సత్యం ఆసక్తి చూపుతున్నారు. బీఆర్‌ఎస్ నుంచి ఆ పార్టీ మండల అధ్యక్షుడు అర్జున్‌రావ్, తలకొండపల్లి జెడ్పీటీసీ మాజీ సభ్యుడు వెంకటేశ్, బీజేపీ నుంచి విష్ణువర్ధన్ రెడ్డిల పేర్లు వినిపిస్తున్నాయి. తలకొండపల్లి జెడ్పీగా అధికార పార్టీ నుంచి మండల అధ్యక్షుడు మహేశ్, డీసీసీ ప్రధాన కార్యదర్శి రవీందర్‌యాదవ్, బీఆర్‌ఎస్ నుంచి మాజీ ఎంపీపీ సీఎల్.శ్రీనివాస్ యాదవ్, మాజీ ఎంపీపీ నిర్మల, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు నర్సింహ, బీజేపీ నుంచి మాజీ సర్పంచ్ బక్కి కుమార్, కమలనాథులు అనిల్, పాండు పేర్లు వినిపిస్తున్నాయి. మాడ్గుల జెడ్పీటీసీకి కాంగ్రెస్ నుంచి యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు రమేశ్‌గౌడ్, కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షుడు వెంకటేశ్వర్లుగౌడ్, మాజీ ఎంపీటీసీ పాండుగౌడ్, గులాబీ పార్టీ నుంచి మాజీ సర్పంచ్ జంగయ్యగౌడ్, లాలయ్యగౌడ్, కమలం పార్టీ నుంచి కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు వెంకటేశ్వర్ల పేర్లు ప్రచారంలో ఉన్నాయి. కడ్తాల్ జెడ్పీటీసీకి కాంగ్రెస్ నుంచి పీసీసీ సభ్యుడు శ్రీనివాస్‌గౌడ్ సతీమణి పద్మశ్రీ, మాజీ ఎంపీటీసీ ఉమావతిగౌడ్‌తో పాటు.. పలువురు యత్నిస్తున్నారు. నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమయ్యే నాటికి మరికొన్ని పేర్లు తెరపైకి రావచ్చు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల ఎంపిక.. ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆధ్వర్యంలో జరుగుతుండటంతో ఎమ్మెల్యే చుట్టూ ఆశావహులు ప్రదక్షిణలు చేస్తున్నారు.

అభ్యర్థిత్వం కోసం..

ఎంపీటీసీ, జెడ్పీటీసీలుగా పోటీ చేసేందుకు వివిధ పార్టీలకు చెందిన నాయకులు విశ్వ ప్రయత్నాలు ప్రారంభించారు. ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు పార్టీల పరంగా నిర్వహించనున్న నేపథ్యంలో.. టికెట్ పొందేందుకు ఆశావహులు, నాయకులు పార్టీ పెద్దల ప్రసన్నకోసం తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. అధికార కాంగ్రెస్ నుంచి పోటీ చేసేందుకు నేతలు ఆసక్తి చూపుతున్నారు. నాలుగు మండలాల్లో అధికార పార్టీతో పాటు.. ప్రతిపక్షపార్టీలు బలంగా ఉండటంతో అన్ని మండలాల్లో త్రిముఖ పోటీ జరిగే అవకాశం ఉంది.

ప్రజాసంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



ఎమ్మెల్యే కసిరెడ్డిని సన్మానించిన నాయకులు

ఆమనగల్లు: ప్రజాసంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేస్తామని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. అభివృద్ధి, సంక్షేమమే విజయానికి సోపానమన్నారు. ముఖ్యమంత్రి సహాయనిధి పథకం కింద పలువురికి మంజూరైన చెక్కులను.. శనివారం నగరంలోని తన నివాసంలో బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను కొందరు సన్మానించి, దసరా శుభాకాంక్షలు తెలిపారు.

అవకాశం ఇవ్వండి..

స్థానిక ఎన్నికల్లో పోటీ చేసేందుకు అవకాశం ఇవ్వాలని ఎమ్మెల్యే కసిరెడ్డిని యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు రమేశ్‌గౌడ్ కోరారు. నగరంలోని ఆయన నివాసంలో కలిసి వినతిపత్రం అందజేశారు. 15 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీలో పనిచేస్తున్నానని, తన సేవలు గుర్తించి ఆదరించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు సురేందర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, రాజేశ్వర్‌రావ్, యాదయ్యగౌడ్, జగన్‌గౌడ్, రమేశ్‌గౌడ్, సురేందర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

ఉన్నత విద్యతో ఉజ్వల భవిష్యత్తు



మురళిని సన్మానిస్తున్న శ్రీనివాస్‌గౌడ్ తదితరులు

కడ్తాల్: ఉన్నత విద్యతో భవిష్యత్తు ఉజ్వల మయమవుతుందని పీసీసీ సభ్యుడు అయిళ్ల శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. మండల పరిధి మైసిగండికి మురళినాయక్.. ఉస్మానియా విశ్వ విద్యాలయంలో ఎలక్ట్రానిక్స్‌లో పీహెచ్‌డీ పూర్తి చేసి, ఇటీవల పట్టా అందుకున్నారు. ఈ సందర్భంగా శనివారం గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మురళిని పలువురితో కలిసి సన్మానించి, అభినందించి మాట్లాడారు. మైసిగండిలో తొలిసారిగా పీహెచ్‌డీ సాధించిన వ్యక్తిగా మురళి నిలిచారని, ఆయనను విద్యార్థులు ఆదర్శంగా తీసుకుని ఉన్నతిగా రాణించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో భగవాన్ ఫౌండేషన్ చైర్మన్ దుద్యానాయక్, నాయకులు జవహర్‌లాల్, హీరాసింగ్, పాండు, తులసీరాం, తారాసింగ్, రాము, శేఖర్, శివ, శంకర్‌గౌడ్, అశోక్‌నాయక్ తదితరులు ఉన్నారు.

టోర్నీ ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యేకు ఆహ్వానం



ఎమ్మెల్యే మల్‌రెడ్డిని ఆహ్వానిస్తున్న పీడీ, పీఈటీలు

ఇబ్రహీంపట్నం: విద్యాపీఠ్‌లో నిర్వహించనున్న క్రీడా పోటీల ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డిని నిర్వాహకులు శనివారం ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎస్‌జీఎఫ్ జోనల్ సెక్రటరీ సుశీల మాట్లాడుతూ.. ఈ నెల 7,8,9 తేదీల్లో స్థానిక గురుకుల విద్యాపీఠ్‌లో ఇబ్రహీంపట్నం జోనల్ లెవెల్ అండర్- 14, 17 బాలుర, బాలికల టోర్నమెంట్ నిర్వహించనున్నామని తెలిపారు. ఈ సందర్భంగా కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ పోటీలు చేపట్టనున్నామని పేర్కొన్నారు. ఇందులో ప్రతిభ చూపిన వారిని జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేస్తామని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఆటల్లో పాల్గొని, సత్తాచాటలన్నారు. కార్యక్రమంలో పీడీలు, పీఈటీలు రాజు, రాజశేఖర్, ఆంజనేయులు, వినయ్‌లు పాల్గొన్నారు.

రింగ్‌రోడ్డు అలైన్‌మెంట్ మార్చండి



సమావేశంలో మాట్లాడుతున్న సీపీఎం నాయకులు

ఆమనగల్లు: రీజనల్ రింగ్‌రోడ్డు అలైన్‌మెంట్‌ను మార్చి, పాత అలైన్‌మెంట్‌ను కొనసాగించాలని సీపీఎం నాయకుడు కానుగుల వెంకటయ్య డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలో ట్రిపుల్ ఆర్ భూ నిర్వాసితుల పోరాట కమిటీ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రైతులను సంప్రదించకుండా, గ్రామసభలు నిర్వహించకుండా రోడ్డు అలైన్‌మెంట్‌ను ప్రభుత్వం ఎలా ప్రకటించిందని ప్రశ్నించారు. ట్రిపుల్‌ఆర్ పేరుతో భూములను బలవంతంగా లాక్కుంటుందని ఆరోపించారు. ట్రిపుల్ ఆర్‌తో పాటు రైల్వేలైన్ నిర్మాణానికి భూ సేకరణ జరుగుతున్నాయన్న వార్తలు వస్తున్నాయని, దీనిపై ప్రభుత్వం వివరణ ఇవ్వాలని కోరారు. భూములు కోల్పోతున్న వారికి మార్కెట్‌ధరకు మూడింతలు పరిహారం అందించాలన్నారు. ప్రస్తుత అలైన్‌మెంట్ మార్చి పాత అలైన్‌మెంట్‌ను కొనసాగించాలని కోరారు. అలైన్‌మెంట్‌కు వ్యతిరేకంగా ఈ నెల 6న నిర్వహించే ధర్నాలో భూ నిర్వాసితులు అధిక సంఖ్యలో పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు పరమేశ్, వెంకటస్వామి, శివశంకర్, కురుమయ్య తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసిక వికాసం

కడ్తాల్: క్రీడలతో శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక వికాసం పెంపొందుతుందని వీఆర్‌3 కన్‌స్ట్రక్షన్ అండర్ డెవలపర్ సాయి కుమార్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో క్రీడాకారులకు ఆయన స్పోర్ట్స్ జెర్సీని అందజేసి మాట్లాడారు. గ్రామీణ క్రీడాకారులను స్వచ్ఛంద సంస్థలు, నాయకులు ప్రోత్సహించి, వారిలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయాలని సూచించారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం మండల గౌరవ అధ్యక్షుడు వరికుప్పల రాజు, క్రీడాకారులు చేగూరి మహేశ్, రవి, మహేందర్, సన్ని అనిల్, మణికంఠ, మహేశ్, సందీప్, శేఖర్, రాజు, అఖిల్, కిరణ్ తదితరులు ఉన్నారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

ఇబ్రహీంపట్నం: పర్యావరణ పరిరక్షణ, డ్రగ్స్ నివారణ ప్రతి ఒక్కరి బాధ్యతని చెట్టు అమ్మ స్వచ్ఛంద సంస్థ చైర్మన్ దండు నరేష్ పిలుపునిచ్చారు. శనివారం ఆయన మాట్లాడుతూ.. పై అంశాలపై ప్రజలను చైతన్య పరిచేందుకు ఈ నెల 12న ఉదయం 7.30 గంటలకు పట్నం చెరువు కట్ట నుంచి బిడియల్ రోడ్డు వరకు 2కే రన్ చేపట్టనున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో రాజకీయ నాయకులు, సినీ తారలు తదితరులు పాల్గొననున్నారని తెలిపారు. మరిన్ని వివరాలకు 80190 90101 నంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

నియామకం



బొల్లు కుమార్‌యాదవ్‌కు నియామకపత్రం అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే కేఎల్లార్

మహేశ్వరం: మహేశ్వరం మండల కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ కో-ఆర్డినేటర్‌గా సుభాన్‌పూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బొల్లు కుమార్‌యాదవ్ నియమితులయ్యారు. శనివారం తుక్కుగూడలోని క్యాంపు కార్యాలయంలో ఆయనకు మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి కేఎల్లార్ నియామకపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కుమార్ యాదవ్ మాట్లాడుతూ.. మండలంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం తనవంతు కృషి చేస్తామన్నారు. బీసీల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందన్నారు. మండలంలో ప్రతి గ్రామంలో పర్యటించి కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రతీ ఒక్కరికి తెలియజేసి కాంగ్రెస్ పార్టీపై ఆకర్శితులను చేస్తామన్నారు. త్వరలో జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం తనవంతు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు దేప భాస్కర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు కాకి ఈశ్వర్‌ముదిరాజ్, ఎస్టీ సెల్ మండల మాజీ అధ్యక్షుడు నేనావత్ రాజునాయక్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాజు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

బీసీల చైతన్యమే లక్ష్యం



నరహరిని సన్మానిస్తున్న నర్సింగ్‌రావు తదితరులు

నాగోలు: బీసీల చైతన్యమే లక్ష్యమని మన ఆలోచన సాధన సమితి(మాస్) వ్యవస్థాపక అధ్యక్షులు కటకం నర్సింగ్‌రావు అన్నారు. మధ్యప్రదేశ్‌కు చెందిన సీనియర్ ఐఏఎస్ అధికారి, పబ్లిక్ సెక్రటరీ పరికిపండ్ల నరహరి శుక్రవారం రాత్రి నాగోలులో కటకం నర్సింగ్‌రావు నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి బీసీ చైతన్యం, బహుజన ఏకతపై చర్చించారు. తాను చేసే ప్రతి కార్యక్రమానికి మీ సహకారం కావాలని కటకం నర్సింగ్‌రావు కోరగా పరకిపండ్ల నరహరి సానుకూలంగా స్పందించారు. సీనియర్ ఐఏఎస్ అధికారిగా దేశంలోనే ప్రధాన నగరమైన మధ్యప్రదేశ్‌లో విధులు నిర్వర్తిస్తూ బీసీ ఉద్యమానికి సహకారం అందించడం అభినందనీయమని కటకం నర్సింగ్‌రావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దవూర బ్రహ్మయ్య, నరహరి, నక్క కాశీనాథ్, మహంకాళి శివుడు, మారోజు రాజు, కస్తూరి అశోక్, ఋషి పాల్గొన్నారు.

బస్ షెల్టర్లు నిర్మించాలి

ఎల్‌బీనగర్: ఎల్‌బీనగర్ నుంచి హయత్‌నగర్ వరకు జాతీయ రహదారి విస్తరణలో భాగంగా గతంలో ఉన్న బస్ షెల్టర్లను తొలగించడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారని ఎల్‌బీనగర్ సర్కిల్ సీపీఎం కార్యదర్శి కీసరి నర్సిరెడ్డి అన్నారు. శనివారం ఎల్‌బీనగర్ సర్కిల్ సీపీఎం పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. విజయవాడ జాతీయ రహదారి విస్తరణలో భాగంగా బస్ షెల్టర్లు లేని ప్రాంతంలో వెంటనే నిర్మించాలని డిమాండ్ చేశారు.రోడ్డు విస్తరణ పనులలో తీవ్ర జాప్యంతో ప్రయాణికులు ఇబ్బందులు పడాల్సి వస్తుందన్నారు. ఈ జాతీయ రహదారి నిత్యం రద్దీగా ఉండడంతో రోడ్డు దాటే క్రమంలో ప్రమాదాల బారిన పడుతున్నారని తెలిపారు. రద్దీగా ఉండే జంక్షన్‌లో ఫుట్ ఓవర్ బ్రిడ్జిలను నిర్మించాలని కోరారు.



ఆమనగల్లు: అమ్మవారి పూజలో జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యుడు ఆచారి తదితరులు



ఆమనగల్లు: మంగళపల్లిలో..



ఇబ్రహీంపట్నం: చర్లపటేల్‌గూడలో శోభాయాత్ర



మంచాల: ఆరుట్లలో అమ్మవారి ఊరేగింపు

జయహో దుర్గాభవానీ..

దేవీ శరన్నరాత్రులు ముగిశాయి. కొన్ని ప్రాంతాల్లో 13వ రోజైన శనివారం ఉత్సవాలు కొనసాగాయి. ఈ సందర్భంగా మండపాలు, ఆలయాల్లో కొలువైన దుర్గాదేవిని భక్తులు దర్శించుకొన్నారు. ప్రత్యేక పూజలు చేసి, మొక్కులు చెల్లించుకొన్నారు. భక్తజనులకు నిర్వాహకులు అన్నదానం చేశారు. అనంతరం అమ్మవారి విగ్రహాలను డీజే ఆటపాటలతో శోభాయాత్రగా.. గంగమ్మ ఒడికి చేర్చారు.

– సాక్షి, నెట్‌వర్క్



మంచాల: ఆరుట్ల శోభాయాత్రలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు



మండల: దుర్గామాత శోభాయాత్రలో భక్తులు



కడ్తాల్: మైసిగండి మైసమ్మ సన్నిధిలో భక్తజనం



ఆమనగల్లు: అమ్మవారి శోభాయాత్రలో భక్తజనం

నూతన కమిటీ ఎన్నిక

ఇబ్రహీంపట్నం: తెలంగాణ రాష్ట్ర భూముల పరిరక్షణ సమితి ఇబ్రహీంపట్నం నియోజకవర్గ అధ్యక్షుడిగా మచ్చ జంగయ్యను నియమించారు. ఈ మేరకు సమితి రాష్ట్ర అధ్యక్షుడు ప్రవీణ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా జంగయ్య మాట్లాడుతూ.. తనపై ఎంతో నమ్మకంతో అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తానని, భూ పరిరక్షణకు కృషిచేస్తానని చెప్పారు. ఈ పదవి వచ్చేందుకు సహకరించిన సమితి రాష్ట్ర చైర్మన్ పల్లపు విజయ్, రాష్ట్ర అధ్యక్షుడు ప్రవీణ్‌లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

దుండగులను అరెస్ట్ చేయాలి

హస్తినాపురం: హస్తినాపురం డివిజన్ పరిధి నందనవనంకాలనీలో ఏర్పాటు చేసిన కన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవాలయంలో విగ్రహాన్ని తొలగించిన దుండగులను అరెస్ట్ చేయాలని ఎల్‌బీనగర్ నియోజకవర్గం బీజేపీ ఇన్‌చార్జి సామ రంగారెడ్డి డిమాండ్ చేశారు. శనివారం ఆయన కన్యకాపరమేశ్వరి దేవాలయాన్ని సందర్శించిన అనంతరం మాట్లాడారు. దేశవ్యాప్తంగా ప్రజలు దసరా పండుగ ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తూ అమ్మవారి ఆశీర్వాదం పొందుతున్న సమయంలో నందనవనంలో ఇలాంటి దుర్మార్గమైన చర్య జరగడం హిందూ భావాలను దెబ్బ తీయడమేనని రంగారెడ్డి అన్నారు. ఇటీవల భాగ్యనగరంలో దేవాలయాలపై దాడులు, విగ్రహాల అపవిత్రతకు భంగం వాటిల్లుతుందని ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో రాజేంద్రప్రసాద్, వెంకటేశ్‌గౌడ్, శేఖర్‌గౌడ్, జీవన్‌రెడ్డి, చంద్రకాంత్, శ్రీకాంత్‌గౌడ్, మల్లేశ్‌యాదవ్, రాజు ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.